క్లుప్తంగా

పేకాట శిబిరాలపై అకస్మిక దాడి

చీమకుర్తి రూరల్: పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేశారు. మండలంలోని పల్లామల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో గురువారం పేకాట శిబిరాలపై చీమకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆకస్మిక దాడి చేసి ఆట ఆడుతున్న ముగ్గురు జూదరులను పట్టుకున్నట్లు సీఐ సుబ్బారావు తెలిపారు. వారి దగ్గర ఉన్న రూ.28 వేల నగదును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

చీమకుర్తి రూరల్: మండలంలోని బక్కిరెడ్డి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండవ హరిబాబు అతని కుమారుడు సాయి /జ్ఞాపకార్థం గురువారం పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా వెన్నపూస ఇంద్రసేనారెడ్డి పాఠశాలకు గ్యాస్ పొయ్యి, వంటసామగ్రి, కుర్చీలు, వాటర్ క్యాన్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శివాజి మాట్లాడుతూ దాతలు అందించిన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీషా, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, ప్రియదర్శిని, హరిబాబు, రాజేష్, వెన్నపూస శేఖర్‌రెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

సంతనూతలపాడు(చీమకుర్తి రూరల్): బాల్య వివాహాలు జీవతంలో ఎంతో అనర్థాలకు దారి తీస్తాయని వక్తలు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో సార్డ్స్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలను అరికట్టాలని గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు చదువులో రాణించి ఉన్నత స్థాయికి వెళ్లాలని తద్వారా లింగ వివక్ష, బాల్య వివాహాలను రూపుమాపే అవకాశం ఉందన్నారు. కార్యాక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులు, పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

చీమకుర్తి రూరల్: ప్రతి ద్విచక్రవాహనదారుడికి హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని ఎస్సై ఐ క్రిష్ణయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని పల్లామల్లి గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైక్‌పై బయలుదేరిన మీరకు కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చేంతవరకు ఎదురుచూస్తుంటారన్నారు. అందుకు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. మద్యం తాగడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణాలు కోల్పేయే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశక్తి కార్యక్రమాన్ని బహిష్కరించిన ఫ్యాప్టో

ఒంగోలు సిటీ: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఉన్నత పాఠశాలలో సైన్సు, మ్యాథ్స్, ఇంగ్లిష్, కెరియర్ గైడెన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ పెంచడానికి విద్యా శక్తి అనే కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని ప్రకాశం జిల్లా ఫ్యాప్టో వ్యతిరేకిస్తూ బహిష్కరిస్తోందని ఫ్యాప్టో నాయకులు గురువారం తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ ఎరయ్య, యూటీఎఫ్ బాధ్యులు ఎస్.రవి, ఏపీటీఎఫ్ 257 శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ 1938 లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

ఒంగోలు సిటీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. గురువారం మూడో రోజు ‹రండి టీ తాగుతూ... మాట్లాడుకుందాం› కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల కాంపౌండ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ యాదవ్, బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, టౌన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కునికి శ్రీనివాసరావు, జిల్లా చంద్రశేఖర్, అంకబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానస, సుమతి, ప్రసన్న కుమారి, ప్రసన్న శేషవర్ధని, శ్రీలక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌కు సహకరించని పాత ట్యాబ్‌లు

ఒంగోలు సబర్బన్: గ్రామాల్లో రైతులకు సంబంధించిన పంటలను ఈ-పంటలో నమోదు చేయడానికి పాత ట్యాబ్‌లు సహకరించటంలేదని గ్రామ వ్యవసాయ సహాయకులు గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావును కలిసి తెలియజేశారు. రాష్ట్ర గ్రామ వ్యవసాయ సహాయకుల సంక్షేమ సంఘ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ అధికారిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

చంద్రబాబు హామీలు నమ్మి ప్రజల గగ్గోలు

- వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు

ఒంగోలు సిటీ:

సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నమ్మిన ప్రజలు ఇప్పుడు లబోదిబోమంటున్నారని వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు అన్నారు. గురువారం ఒంగోలు 9వ డివిజన్ పరిధిలోని గుత్తికొండవారిపాలెంలో నిర్వహించిన బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో రవిబాబు మాట్లాడారు. అధికారం కోసం అడ్డదిడ్డమైన హామీలిచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటిని నెరవేర్చమని అడిగితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ప్రజలు ఎంత నష్టపోయారో తెలియజేసేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ఇప్పటి వరకు కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను నిలదీయాలన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలుచేసి ఇవ్వని హామీలను సైతం ఏడాదిలోనే అమలు చేసిన ఘనత జగనన్నది అని గుర్తుచేశారు. కూటమి పాలనలో ఇచ్చిన హామీలను ఏడాదైనా నెరవేర్చకపోవడం చంద్రబాబు నైజమని ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ఇలా హామీలతో ప్రజలను వంచించటం పరిపాటిగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వంపై నానాటికీ ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోతుండటంతో అరకొరగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, పైగా లబ్ధిదారులకు భారీగా కోత పెడుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాల్ని సైతం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి చుండూరి రవిబాబు, నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, 14వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, 9వ డివిజన్ అధ్యక్షుడు పూర్ణచంద్రరెడ్డి, నాయకులు కోటిరెడ్డి, శేషురెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, బ్రహ్మారెడ్డి, జయరామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మస్తాన్, భాస్కర్, ప్రసన్న, పులుసు సురేష్, దేవా, శ్రీకాంత్, పీటర్, యోహాన్, ప్రణయ్, నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న చుండూరి రవిబాబు


గుత్తికొండవారిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చుండూరి రవిబాబు,

పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి...

వైఎస్సార్ సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు కోరారు. గురువారం ఒంగోలులోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో 50 డివిజన్ల అధ్యక్షుల కమిటీ ఏర్పాటు సమావేశం నిర్వహించారు. పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకరరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న రవిబాబు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు చంద్రబాబు మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డివిజన్ల అధ్యక్షులు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని సూచించారు. కష్టపడిన కార్యకర్తలందరికీ మంచి గుర్తింపు ఉంటుందన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, కార్పొరేటర్లు ఇమ్రాన్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి భూమిరెడ్డి రవణమ్మ, నాయకులు రొండా అంజిరెడ్డి, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన

- పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై హత్యాయత్నం దుర్మార్గం
- 200 మంది టీడీపీ గూండాలు దాడికి పాల్పడటం రాష్ట్రంలో శాంతిభద్రతల దుస్థితికి నిదర్శనం
- రాజ్యాంగంలో ప్రతిఒక్కరికీ ఎన్నికల ప్రచారం చేసుకునే హక్కుంది
- జీసీ నాయకులపై చేసిన దాడులకు ఫలితం అనుభవిస్తారు
- వైఎస్సార్ సీపీ నాయకులు కటారి శంకర్‌రావు, బొట్ల సుబ్బారావు, సుతారం శ్రీనివాసులు

ఒంగోలు టౌన్: పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారానికి నల్లగొండువారిపల్లె గ్రామానికి వెళ్లిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై హత్యాయత్నం చేయడం, వేముల మండల నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిపై కత్తులు, రాళ్లతో దాడికి పాల్పడడం అత్యంత దుర్మార్గమని వైఎస్సార్ సీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకర్‌రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, సుతారం శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన వారిపై సుమారు 200 మంది టీడీపీ గూండాలు కత్తులు, రాళ్లతో దాడులకు పాల్పడటం సమాజంలో భయాందోళనలు సృష్టించే విధంగా ఉందన్నారు. గతంలో రాష్ట్రంలో ఎన్నడూ ఒక ఎమ్మెల్సీ మీద దాడి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత అధికారాలు ఎన్నికల కమిషన్ పరిధిలో ఉంటాయని, అయినప్పటికీ పులివెందులలో రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారమే ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పులివెందులలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎన్నికల ప్రచారం చేసుకునే హక్కును రాజ్యాంగం ప్రసాదించిందని, కేవలం టీడీపీ మాత్రమే ఎన్నికల ప్రచారం చేసుకోవాలనుకోవడం సరైంది కాదని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాదనే అధికారం ఎవరికీ లేదన్నారు. ఎమ్మెల్సీపై దాడి కేసులో 400 మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకుల మీద కేసులు బనాయించడం అక్రమమన్నారు. పోలీసు వ్యవస్థ ఒక పార్టీకి కొమ్ముకాస్తోందన్నారు. మేమే లేకపోతే తలలు పగిలిపోయేవని డీఐజీ చెప్పడం ఆయన స్థాయికి తగదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, ఎమర్జెన్సీ నడుస్తోందని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం దొమ్మీలు, దాడులకు పాల్పడడం హేయమని చెప్పారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు పోలీసులు తమ మాట వినక తప్పదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ నగర ఫ్లోర్ లీడర్ ఇమ్రాన్ ఖాన్, వాణిజ్య విభాగం నగర అధ్యక్షుడు యలమందారెడ్డి, పార్టీ నాయకులు పిగిలి శ్రీనివాసరావు, కరుణాకర్, మీరావలి, షేక్ జిలానీ, అబ్దుల్ ఖద్దూస్, వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొట్ల సుబ్బారావు, కటారి శంకర్, సుతారం శ్రీనివాసులు, తదితరులు

కార్యకర్త మృతికి నివాళులు


ఆంజనేయులు మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాగార్జున

నాగులుప్పలపాడు: కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున తెలిపారు. గురువారం మండలంలోని కొత్తకోట గ్రామంలో మరణించిన పార్టీ కార్యకర్త మెరతోటి ఆంజనేయులు మృతదేహానికి పార్టీ నాయకులతో కలిసి మేరుగ నాగార్జున నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మేరుగ వెంట మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పార్టీ సీనియర్ నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, పోలినేని కోటేశ్వరరావు, కందుల దానియేలు, చిన్నం సురేష్ తదితరులు ఉన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌కు 9 మంది ఆక్వాకల్చర్ విద్యార్థులు

ఒంగోలు సిటీ: స్థానిక ఆంధ్రకేసరి యూనివర్సిటీ కొత్తగా ఏర్పడిన విశ్వవిద్యాలయం అయినప్పటికీ 9 మంది ఆక్వాకల్చర్ విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌కు ఎంపికైనట్లు వైస్ చాన్సిలర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్, ఆక్వాకల్చర్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ హరిబాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అఖిల భారత స్థాయిలో బంగారు, రజత పతకాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆక్వా కల్చర్ విభాగానికి చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా ఉద్యోగాలు పొందడంలో విజయం సాధించినట్లు తెలిపారు. 2023 – 25 బ్యాచ్ ఆక్వాకల్చర్ విద్యార్థులు 9 మంది యూనివర్సిటీ ప్రాంగణంలో గతంలో నెల్లూరుకు చెందిన ఆల్ఫా మెరైన్ కంపెనీ, భీమవరంకు చెందిన రాయల్ మెరైన్ కంపెనీ వంటి రొయ్యల ఉత్పత్తి కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు వివరించారు. వారిని అభినందించారు.


ఆక్వా విద్యార్థులను అభినందిస్తున్న వీసీ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు

నిరాధార ఆరోపణలు మానుకోవాలి

- రాహుల్ గాంధీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ విమర్శలు

ఒంగోలు సబర్బన్: పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాధార ఆరోపణలు మానుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన.. స్థానిక ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ తీరుపై మండిపడ్డారు. పరిపక్వత లేకుండా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నాడన్నారు. ఎలక్షన్ కమిషన్‌పై రాహుల్ చేసిన ఆరోపణలు నిరాధారమని కొట్టిపారేశారు. అనంతరం ఒంగోలులో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో మాధవ్ పాల్గొన్నారు. ముందుగా ఛాయ్ పే చర్చలో పాల్గొన్నారు. స్థానిక ఛాయ్ దుకాణం వద్ద ప్రజలతో మాట్లాడారు. అనంతరం ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక పాత కూరగాయల మార్కెట్ వద్ద నుంచి ఎంఎస్ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంఎస్ ఫంక్షన్ హాల్లో పార్టీ సమావేశం అనంతరం పెళ్లూరులోని ఒక హోటల్‌లో మేధావుల సదస్సు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ పి.రవిశంకర్, బాపట్ల జిల్లా ఇన్‌చార్జి కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాధవ్‌ను జిల్లా సర్పంచుల సంఘ నాయకులు కలిసి పంచాయతీలకు రావాల్సిన నిధులు దారిమళ్లించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు బీఎస్ఆర్ మూర్తి, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.


బీజేపీ సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాధవ్, సూర్య కల్యాణ్ చక్రవర్తి, తదితరులు

వరలక్ష్మీ వ్రతం.. సర్వం సిద్ధం...

నేడు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం ఒంగోలు నగరంలోని మార్కెట్ సెంటర్, గాంధీ రోడ్డు, బాపూజీ కాంప్లెక్స్, తదితర ప్రాంతాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పూజా సామగ్రి, పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో రద్దీ నెలకొంది.

– సాక్షి, ఒంగోలు


మామిడి, అరటి ఆకులు కొనుగోలు చేస్తున్న మహిళలు


కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న గాంధీరోడ్డు


మార్కెట్‌లో పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

12 నుంచి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు


మహాసభను జయప్రదం చేయమని ప్రచారం చేస్తున్న వెంకటేశ్వర్లు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12, 13 తేదీల్లో కనిగిరిలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. గురువారం సంతనూతలపాడు మండలం బీ మాచవరం గ్రామంలో వారు పర్యటించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కూలీలు 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారని, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కావున ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలతో జీవితాలు దుర్భరం


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై శివరామయ్య, అధ్యాపక సిబ్బంది

మద్దిపాడు: మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని ఎస్సై శివరామయ్య అన్నారు. గురువారం మండల కేంద్రం మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వచ్చిన సమయంలో ఎక్కువమంది యువకులు గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారని, ప్రస్తుతం వారు అలవాటును మానుకోలేక దొంగతనాలకు సైతం పాల్పడుతున్న ఘటనలు కోకోలలుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాలు వాడుతున్న వారిని విక్రయిస్తున్న వారిని గమనిస్తే తనకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో కలిసి మత్తు పదార్థాలు నిషేధంపై పోస్టర్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న షేక్ సైదా

చీమకుర్తి: చీమకుర్తిలో ఈనెల 9న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా పిలుపునిచ్చారు. గురువారం చీమకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైదా మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా పసుమర్తి సుధాకర్ ఈనెల 9న చీమకుర్తిలో నిర్వహించే మహాసభ, ర్యాలీ కార్యక్రమాలలో బాధ్యతలను స్వీకరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ రాబోయే రోజులలో ప్రధాన మంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సుబ్బారావు, ఎర్రగొండపాలెం ఇన్‌చార్జి పాలపర్తి విజేష్‌రాజ్, పసుమర్తి సుధాకర్, దాసరి నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.